క్లుప్తంగా

పెద్దకోడూరులో డ్రై డే



ట్రాక్టర్‌లో చెత్త వేస్తున్న వలంటీర్లు

చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రభుత్వ డిగ్రీ కళాశాల 5వ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ విద్యార్థులు బుధవారం మండల పరిధిలోని పెద్దకోడూరులో డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చెత్త, చెదారం తొలగించారు. మురుగు కాలువలు శుభ్రం చేశారు. ఇంటి ఆవరణలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. నీరు నిలిచిపోవడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సునీత, గ్రామస్తులు, వలంటీర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు రెండు గంటలు


జెండా ఆవిష్కరిస్తున్న మల్లికార్జున్

హుస్నాబాద్: ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలంతా వారంలో రెండు గంటలు స్వచ్ఛతకు సమయం కేటాయించాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి మేనేజర్ సంపత్‌రావు, ఏడీఎంసీ సంతోషి, ఆర్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ


భూమిపూజ చేస్తున్న నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు బుధవారం చిన్నకోడూరులో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో పెత్తందారీ వ్యవస్థను అంతమొందించడానికి ఐలమ్మ వీరనారిగా అవతరించిందన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, ఉమేష్ చంద్ర, శ్రీనివాస్, అబ్బిరెడ్డి, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులు


మెమెంటో అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

తొగుట(దుబ్బాక): వారధి ఇండియా ఫౌండేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ఘనపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని హెచ్‌ఎం అంజలి తెలిపారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఈ పోటీలో 9వ తరగతి విద్యార్థులు గంగసాని నిహారిక, కుంబాల ప్రణయ్ రుత్విక్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆమె తెలిపారు. బుధవారం ఆమె విద్యార్థులను అభినందించారు.

నిబద్ధత గలిగిన మేధావి ఎస్వీ రామారావు


నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

సిద్దిపేటఎడ్యుకేషన్: ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో సేవలందించిన డాక్టర్ ఎస్వీ రామారావు నిబద్ధత కల్గిన ఆచార్యుడు, పరిశోధకుడు అని డిగ్రీ కళాశాల తెలుగుశాఖ అధ్యక్షుడు డాక్టర్ సంపత్‌కుమార్ ప్రశంసించారు. కళాశాలలో ఎస్వీ రామారావు చిత్రపటం వద్ద బుధవారం నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎస్వీ రామారావు మరణం తెలుగుసాహిత్యానికి తీరనిలోటన్నారు. కార్యక్రమంలో పిట్ల దాసు, వెంకటరమణ, నరేశ్, రామస్వామి, శైలజ, సాయిసురేశ్, నర్సింహులు పాల్గొన్నారు.

ఫీజు కట్టలేదని పరీక్షకు దూరం

చేర్యాల(సిద్దిపేట): పాఠశాల ఫీజు చెల్లించలేదని 6వ తరగతి విద్యార్థిని పరీక్ష రాయనివ్వని ఘటన పట్టణ కేంద్రంలో బుధవారం వెలుగు చూసింది. ఆ విద్యార్థి తండ్రి కొమురవెల్లి మండలం ఐనాపూర్‌కు చెందిన మేర్గు సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆయన కొడుకు పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఆరోతరగతి చదువుతున్నాడు. ఫీజు సకాలంలో చెల్లించలేకపోయాడు. 20లోపు చెల్లిస్తానని ప్రిన్సిపాల్‌కి చెప్పినా మంగళవారం జరిగిన అంతర్గత పరీక్ష రాయనీయలేదన్నారు.

త్యాగాల ఫలితంగానే విముక్తి

జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలీన దినోత్సవం, బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవం, బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవంగా వేడుకలు జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, పార్టీల కార్యాలయాల్లో నాయకులు, అధికారులు, విద్యార్థులు జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. వేల మంది త్యాగాల ఫలితంగానే నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందామని పలువురు వక్తలు చెప్పారు. అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు నివాళులర్పించారు.



దుబ్బాకటౌన్: జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ రమేశ్ కుమార్


సిద్దిపేటజోన్: బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాకు నాయకుల వందనం


సిద్దిపేటజోన్: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్


కొమురవెల్లి(సిద్దిపేట): మండల పరిషత్ కార్యాలయంలో..


మిరుదొడ్డి(దుబ్బాక): జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి


చిన్నకోడూరులో పాల్గొన్న ఎంపీడీఓ జనార్దన్, తహసీల్దార్ సలీమ్ తదితరులు


దుబ్బాకరూరల్: ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి తదితరుల జెండా వందనం


బెజ్జంకి తహసీల్దార్ కార్యాలయంలో..


గజ్వేల్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ..


సిద్దిపేటజోన్: ఏబీవీపీ ఆధ్వర్యంలో..

భూములు పంచిన ఘనత కమ్యూనిస్టులదే

సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

హుస్నాబాద్: తెలంగాణలో పేదలకు భూములు పంచిన ఘనత కమ్యూనిస్టులదేనని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సాయుధ పోరాట యోధుడు అనబేరి ప్రభాకర్‌రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు నైజాం రజాకారులు, భూస్వాములు, దొరలకు వ్యతిరేకంగా పేదలకు 10 లక్షల ఎకరాల భూములు పంచారన్నారు. ఆనాటి చరిత్రకు ఏ మాత్రం సంబంధంలేని మతోన్మాద శక్తులు ఆ పోరాటాలకు వారసులమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. నాటి పోరాట ఫలితంగానే భూ సంస్కరణ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. నేడు పాలకులు నాటి భూ సమస్యలను ఇంకా పరిష్కారం చేయడంలేదని వాపోయారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యుడు శశిధర్, నాయకులు రవి కుమార్, శ్రీనివాస్, శివరాజ్, నాగరాజు, కొయ్యడ కొమురయ్య, రాజు నాయక్ తదితరులు ఉన్నారు.


నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం

గజ్వేల్‌రూరల్: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం దోపిడీకి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య అన్నారు. గజ్వేల్‌లో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవసభలో ఆయన మాట్లాడారు. నైజాం సర్కార్‌కు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది అమరులయ్యారన్నారు. రంగారెడ్డి, బండ్లస్వామి, రాజు, ప్రవీణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

గజ్వేల్‌రూరల్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం సందర్భంగా పట్టణంలోని పాండవుల చెరువు వరకు ర్యాలీ నిర్వహించారు. చెత్తాచెదారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. మున్సిపల్ ఉద్యోగులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

డెయిరీ ఫారమ్‌తో వ్యాపార అవకాశం

హుస్నాబాద్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పట్టణంలోని కరీంనగర్ డెయిరీ కూలింగ్ యూనిట్‌ను బుధవారం సందర్శించారు. పాల సేకరణ, శీతలీకరణ, నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనిట్ డైరెక్టర్ నాగయ్య వారికి వివిధ అంశాల గురించి వివరించారు. 39 గ్రామాల నుంచి పాలు సేకరిస్తామని, మైనస్ నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేస్తామని అవగాహన కల్పించారు. డెయిరీ ఫారమ్‌ను వ్యాపార అవకాశంగా మలుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భిక్షపతి, అధ్యాపకులు ఇందిరా నయనాదేవి, అనిల్‌కుమార్, బాలరాజు, కుమారస్వామి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.


పాల శీతలీకరణ కేంద్రం వద్ద విద్యార్థినులు

ఊరచెరువు వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాటు

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని రామవరం ఊరచెరువు వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పినట్టు మాజీ సర్పంచ్ బూర్ర ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు తెలిపారు. రామవరం మీదుగా బైరాన్‌పల్లికి వెళ్లే క్రమంలో బుధవారం మంత్రి రామవరంలో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మాజీ సర్పంచ్ రామవరం మీదుగా పోతారం(జే) గ్రామం నుంచి తోర్నాల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించారని, రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని వారు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు వనపర్తి నరేశ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.


మంత్రి పొన్నంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

బెజ్జంకి(సిద్దిపేట)/సిద్దిపేటరూరల్/చిన్నకోడూరు(సిద్దిపేట)/హుస్నాబాద్: విశ్వకర్మ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బెజ్జంకి, తోటపల్లి గ్రామాలలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట మండలాల పరిధిలోని గ్రామాల్లో విశ్వకర్మ సంఘం సభ్యులు విశ్వకర్మ చేసిన సేవలను కొనియాడారు. మహేశ్, రంగాచారి, మహేశ్, అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు. చిన్నకోడూరు గోనెపల్లిలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. హుస్నాబాద్‌లో స్వర్ణకారులు విశ్వకర్మ భగవాన్ జెండా ఆవిష్కరించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వరకు ఊరేగించారు. సదానందం, శ్రీనివాసచారి పాల్గొన్నారు.


సిద్దిపేటజోన్: జెండా ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్ సుందర్


గజ్వేల్‌లో పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు


హుస్నాబాద్‌లో పూజల్లో పాల్గొన్న మహిళలు


బెజ్జంకి(సిద్దిపేట): తోటపల్లిలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

రోడ్డు నిబంధనలు తప్పనిసరి

ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్

గజ్వేల్‌రూరల్: వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ కోరారు. గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీఐ మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని టూటౌన్ ఎస్ఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాకతీయ టెక్నో హైస్కూల్లో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంచి అలవాట్లపై అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా జీవించాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ములుగు(గజ్వేల్): ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన పెంచుకుని, చట్టాలను గౌరవించాలని ఎస్ఐ విజయ్‌కుమార్ సూచించారు. మండలంలోని తున్కిబొల్లారం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు చట్టాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడానికి చట్టాలు ఎంతో తోడ్పడతాయన్నారు. ఎవరైనా వేధించినా, వెంటపడినా, అవహేళన చేసినా విద్యార్థినులు క్లాస్ టీచర్, హెచ్‌ఎంకు తెలియపర్చాలని సూచించారు. అలాగే పోలీసులు, షీ టీమ్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ అధికారి అరుణ, గజ్వేల్ షీ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

పోషకాహార ప్రాధాన్యంపై ప్రచారం అవసరం

తహసీల్దార్ శ్రావణ్‌కుమార్

గజ్వేల్: పోషకాహార ప్రాధాన్యంపై విస్తృతమైన ప్రచారం జరగాలని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ అన్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ సరిత ఆధ్వర్యంలో బుధవారం పోషణమాసం ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ఆహారంలో విలువైన పోషకాలు ఉంటాయన్నారు. సరిత మాట్లాడుతూ నెల రోజులపాటు పోషణ మాసం కార్యక్రమాలు ఉంటాయని, సూపర్‌వైజర్లు, టీచర్లు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ కిరణ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు భవాని, శ్రీలక్ష్మి, రజిత, అనురాధ, డెబోర రాణి, రాణి, సునీత, సంతోష, సౌజన్య, షబానా పాల్గొన్నారు.

హాస్టళ్ల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): వివిధ ప్రభుత్వ వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని గిరిజన కళాశాల వసతి గృహం ఆవరణలో పలువురు కార్మికులు బుధవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా తమకు కూడా పూర్తిస్థాయి వేతనం ఇవ్వాలన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు రమేశ్, లక్ష్మి, సురేశ్, స్వామి, కనకయ్య, పరశురాములు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలే భవిష్యత్‌కు పునాది

సీడీపీఓ ఎల్లయ్య

దుబ్బాకటౌన్: అంగన్‌వాడీ కేంద్రాలు విద్యార్థుల భవిష్యత్‌కు పునాదిలాంటివని ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్లయ్య అన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో భాగంగా చివరి రోజైన బుధవారం పోషణ మాసంపై 200 మంది టీచర్లతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల సమగ్రాభివృద్ధికి పోషకాహారం అందించడం, చదువులోనూ, శారీరకంగానూ అభివృద్ధి చెందేలా చేయడమే పోషణ్ బీ-పడాయి బీ కార్యక్రమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేశ్ కుమార్, ఎంఈఓ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న సీడీపీఓ, ఎంఈఓ, అంగన్‌వాడీ టీచర్లు

మహిళలకు వైద్య పరీక్షలు

గజ్వేల్‌రూరల్: మహిళల ఆరోగ్యానికి ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్టు అహ్మదీపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రణయ్‌రాజ్ చెప్పారు. అహ్మదీపూర్‌లో బుధవారం కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన 'స్వస్థ నారీ స్వశక్తి పరివార్' కార్యక్రమంలో భాగంగా వైద్యులు సుమన్‌తో కలిసి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృ వందన పథకం కింద మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఎంపీహెచ్‌ఈఓ సత్యనారాయణరెడ్డి, రోజులిన్, శోభారాణి, ప్రమీల, మాధవి, ప్రభావతి, అరుణ, స్వప్న, స్వరూపరాణి, మహిళలు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు సర్టిఫికెట్ల అందజేత

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): వరంగల్‌లో నిర్వహించిన ఏక్ భారత్ శ్రేష్ఠ్ క్యాంపులో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లకు బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ప్రభు బుధవారం సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి ఎన్‌సీసీ క్యాంపులో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి ఉదయశ్రీ, ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పద్మావతి, అరుణాబాయి, జ్యోతి, ఉమేరా ఫాతిమా, కృష్ణవేణి తదితరులు విద్యార్థులను అభినందించారు.

ప్రపంచం మెచ్చిన నేత ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా బుధవారం బీజేపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ కార్యాలయాల్లో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. రోగులకు పండ్లు, అన్నదానాలు చేపట్టారు. సిద్దిపేటలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రపంచం మెచ్చిన నేత అని కొనియాడారు.


ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): బీజేపీ జిల్లా కార్యాలయంలో రక్తదానం చేస్తున్న బీజేపీ నాయకులు


గజ్వేల్‌రూరల్: రక్తదానం చేస్తున్న బీజేపీ నేతలు


అక్కన్నపేట మండల కేంద్రంలో..

ప్రజలకు సేవచేసే నాయకులు అవసరం

మిరుదొడ్డి(దుబ్బాక): పదవుల కోసం పాకులాడే నాయకులు వద్దు.. ప్రజల చుట్టూ తిరిగే నాయకులే కావాలని అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తొడ సత్యనారాయణ అన్నారు. 20, 21న దుబ్బాకలో నిర్వహించే రాజకీయ నాయకత్వ శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి యువత ముందుకు రావాలన్నారు. రాజకీయ నిపుణులు, సైకాలజిస్టులు, మోటివేషన్ స్పీకర్లు, ప్రముఖ వక్తల చేత ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దుబ్బాకలోని రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే రాజకీయ శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ పార్టీల నాయకులు అంజిరెడ్డి, రాజేశ్, అమర్, దేవరాజు, రోశయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.